ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం, జూన్ 26, 2026

# డ్రగ్స్ పాడుగాను.. యువత దూరంగా ఉండాలె: సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 26:** అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ జనాలకు గట్టి మెసేజ్ ఇచ్చారు. మన తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చింన్రు. ఈ డ్రగ్స్ అనే మహమ్మారి ఒక్కరినే కాకుండా, వాళ్ల ఇండ్లను మొత్తం సమాజాన్ని నాశనం చేస్తాదని సీఎం బాధపడ్డారు."యువత ఎట్టి పరిస్థితులనూ డ్రగ్స్ జోలికి పోవద్దు.. దానికి మస్తు దూరంగా ఉండాలె" అని రేవంత్ రెడ్డి హితవు పలికింన్రు. కేవలం పోలీసులు, చట్టాల తోనే ఇది ఖతం కాదు.. జనాలల్ల మార్పు రావాలని చెప్పింన్రు. ఎక్కడైనా డ్రగ్స్ అమ్ముతున్నట్టు తెలిస్తే.. బాధ్యతగా సమాచారం ఇచ్చి పోలీసులకు సాయం చేయాలి.పిల్లల మనసులల్ల మంచి ఆలోచనలు, నైతిక విలువలు నింపడం మస్తు ముఖ్యమని సీఎం పేర్కొన్నారు. అందరం కలిసికట్టుగా గట్టిగ కొట్లాడితేనే ఈ డ్రగ్స్ లొల్లి వదులుతుందని.. 'డ్రగ్ ఫ్రీ తెలంగాణ' కోసం ప్రతి పౌరుడు



నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



27 రోజుల జైలు నిర్బంధం తర్వాత.. కేటీఆర్‌ను కలిసిన బాల్క సుమన్ 2




ఆపరేషన్ సింధూర్‌లో అరుగురు సైనికులు వీరమరణం.. తొలిసారి పేర్లను వెల్లడించిన ప్రభుత్వం 2




తమిళనాడులో సరికొత్త చరిత్ర.. పుట్టిన ప్రతి బిడ్డకూ 1 గ్రాము బంగారు ఉంగరం 2



శవమైపోతే మోసేటోడు లేడు.. సైకిల్‌పైనే ముసలామె లాస్ట్ జర్నీ! 3




## ఏడాదైనా.... పత్తా లేదు!

- పైనేమో పైసల ఫ్లైఓవర్..
- కిందనేమో మురికి నరకం!
- అంబర్‌పేటల బండ్లు నడపాలంటేనే సచ్చిబతకాలె..!
- వచ్చేది బోనాల జాతర..రోడ్ల మీద మురికి నీళ్ల ఈతరా!
- ఐదెండ్ల సంది అదే లొల్లి, అదే గుంతల పంచాయితీ..
- పాలకుల నిద్రమత్తు వదిలేదెన్నడో?
- అంబర్‌పేట జనం అడుగుతున్నరు..
- సమాధానం చెప్తారా సార్లు ?...

# మంత్రి పొన్నం సారు ఇడిసిన 'పది రోజుల' బాణం..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 26:** అది గల్లీ రోడ్డు కాదు.. సిటీలనే మస్తు ఫేమసైన అంబర్‌పేట సర్వీసు మెయిన్ రోడ్డు. పొద్దుగాల లేచింది మొదలు రాత్రి దాకా వేలాది మంది జనం, వందలాది బండ్లు తిరిగే దారి. పైకెళ్లి చూస్తే అద్దం లెక్క మెరిసిపోయే ఫ్లైఓవర్ కనిపిస్తుంది కానీ.. కిందికి దిగి సర్వీస్ రోడ్డు మీద చూస్తే మాత్రం 'నరకం' అంటే ఎట్లుంటదో లైవ్‌ల కనిపిస్తుంది. ఐదెండ్ల సంది అదే పంచాయితీ.. రోడ్డు మధ్యలో ఒక పెద్ద అడ్డంకి, దానికి తోడు ఒక ఇరవై మీటర్ల దాకా అడుగడుగునా గోతులు. వాన పడ్డా, పడకపోయినా ఆ గుంతల నిండా మురికి నీళ్లే.. బాగ్ అంబర్‌పేట దిక్కు నుంచి వచ్చే వరద నీరంతా ఇక్కడే జమాయించి, బండ్లు నడిపేటోళ్లకు చుక్కలు చూపిస్తున్నయి.

### మంత్రి పొన్నం గారి డైలాగ్.. పదిరోజులా? పది ఏండ్లా..?

గతేదాది అంబర్‌పేట మహంకాళి అమ్మవారి బోనాల జాతర రివ్యూ మీటింగ్‌కు మన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సారు వచ్చిండు. గప్పుడు ఇక్కడి జనం, లీడర్లు ఈ మురికి రోడ్డు గోసను ఆయన దృష్టికి తీసుకపోయింన్రు. ఇంకేముంది.. మంత్రి గారు ఒక్క ఊపు ఊపి, "అరె.. ఇదెంత పని.. కేవలం పది రోజుల్లోనే సమస్యను సక్కగ చేస్తా" అని మైకుల ముందు గంభీరంగా హామీ ఇచ్చిండు. కట్ చేస్తే.. ఇప్పుడు ఏడాది గడిచిపోయింది. కొత్తగా మళ్లా వానకాలం వచ్చింది. కానీ మంత్రిగారు చెప్పిన 'ఆ పది రోజులు' మాత్రం ఇంకా రాలేదు.. పాలకుల మాటలకు ఎంత విలువుందో ఈ రోడ్డు చూస్తేనే అర్థమైతుంది.

### బోనాలొస్తున్నాయి.. అమ్మవారి కాడ మురికి కుంటలేనా?

ఇగ ఇప్పుడు అసలైన ముచ్చట ఏందంటే.. వానకాలంతో పాటు భాగ్యనగరంలో మస్తు పెద్దగ జరిగే అంబర్‌పేట మహంకాళి బోనాల జాతర దగ్గరికొస్తుంది. ఊరు ఊరంతా ఏకమై అమ్మవారికి బోనాలు ఎత్తుకుని వచ్చే టైం ఇది. భక్తులు నడుచుకుంటూ పోయే దారిలోనేమో మురికి నీళ్లు ఉప్పొంగుతున్నాయి. 'సమస్య పరిష్కరిస్తాం' అని చెప్పిన పెద్ద మనుషులు మాత్రం గప్‌చుప్ అయిపోయింన్రు.

### 'ఎవరేమైతే మాకేందిలే' అనుకుంటున్నారా?

ఫ్లైఓవర్ కట్టి ఎదో పెద్ద ఘనకార్యం చేసినట్టు సంబరపడుతున్నారు కానీ.. దాని కింద నరకం చూస్తున్న జనం గోస పాలకులకు పట్టడం లేదు. ఇకనైనా అధికారులు, పాలకులు కళ్లు తెరిచి ఈ రోడ్డుకు శాశ్వత విముక్తి కల్పిస్తారా? లేకపోతే ..ఎవడెటు పోతే మాకేంది.. మా ఓట్లు మాకు వచ్చినయి కదా.. అని ఎప్పటిలెక్కనే వదిలేస్తారా? అని అంబర్‌పేట జనం ముక్కున వేలేసుకుని అడుగుతున్నారు. కనీసం అమ్మవారి బోనాలకైనా ఈ మురికి కష్టాలు తీర్చకపోతే జనం తగిన బుద్ధి చెప్పడం ఖాయంగా కనిపిస్తుంది.



# అంబర్‌పేట ఓటర్ల సర్ సర్వే షురూ..

## ఎవరూ ఓటు కోల్పోవద్దు: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 26:** నిన్న గురువారం సంది అంబర్‌పేట నియోజకవర్గంలో మొదలైన ఎస్ఐఆర్ నమోదు పై లోకల్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆరా తీసింన్రు. ఇయ్యాల శుక్రవారం నాడు గోల్నాకల ఉన్న తన క్యాంపు ఆఫీస్ అధికారులతోని ఆయన ఒక సమీక్ష మీటింగ్ పెట్టింన్రు. ఈ సందర్భంగాడీఎంసీ మారుతీదివాకర్ ఇంకొంతమంది అధికారులతోని ఎమ్మెల్యే మాట్లాడారు.నియోజకవర్గంలో నడుస్తున్న ఈ సర్ సర్వేల బీఎల్‌వోలు అందరూ.. అన్ని రాజకీయ పార్టీల లీడర్‌లతో తిరిగి టచ్‌లో ఉండాలని సలహా ఇచ్చిండు. ఎవరికైనా ఏమన్నా అనుమానాలు ఉంటే గిట్టా.. అప్పుడే అడిగి తెల్సుకొని, ఓటర్లకు మంచి అర్ధమయ్యేటట్టు చెప్పాలని చెప్పింన్రు. అసలైన లోకల్ పౌరుల ఓటు హక్కు ఎట్టి పరిస్థితుల్లోనూ పోకుండా గట్టి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కరాఖండిగా ఆదేశాలు ఇచ్చింన్రు.



# రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీగా మేడి సతీష్ కుమార్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 26:** కేంద్ర, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) నేషనల్ ప్రెసిడెంట్ రాందాస్ అథవాలే ఆర్డర్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేడ్చల్ జిల్లా షామీర్‌పేట్ పెద్దమ్మ కాలనీకి చెందిన మేడి సతీష్ కుమార్ ను నియమిస్తున్నట్లు పార్టీ జాతీయ కార్యదర్శి, ఉమ్మడి రాష్ట్రాల ఇన్చార్జ్ పేరం శివనాగేశ్వరరావు ప్రకటించారు. సతీష్ కుమార్ ను పార్టీ పెద్దలు మనస్ఫూర్తిగా ముబారక్ తెలిపింన్రు. మన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, అంబేద్కర్‌వాద సిద్ధాంతాల తోని నడుస్తూ.. సమాజంలో అందరికీ న్యాయం, సమానత్వం దక్కేలా చూస్తారని, తెలంగాణల పార్టీని ఇంకా గట్టిగ బలోపేతం చేస్తారని నాయకులు గట్టి నమ్మకం పెట్టుకున్నారు.




# ముగిసిన ఐసీఎఫ్ఏఐ లా కాలేజీల లెక్చరర్ల ముచ్చట్ల ప్రోగ్రాం..

## ఆధునిక చదువులపై వారం రోజుల కోచింగ్ సక్సెస్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 26:** ఐసీఎఫ్ఏఐ లా స్కూల్‌ల వారం రోజుల సంది నడుస్తున్న లెక్చరర్ల డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఇయ్యాల శుక్రవారం నాడు కాలేజీ ఆడిటోరియంల ముగిసింది. ఈనెల 22 నుంచి 26 వరకు రిజల్ట్ వచ్చే చదువులు-కొత్త రకం లా బోధనలు అనే ముచ్చట మీద ఈ మీటింగ్ పెట్టింన్రు. దేశం నలుమూలల సంది వచ్చిన లా లెక్చరర్లు, రీసెర్చర్లు అంతా ఒకటే దిక్కు కలిసి.. చదువులల్ల చర్చ జరగాల్సిన మార్పుల మీద గట్టిగనే ముచ్చట పెట్టింన్రు.ఈ ముగింపు మీటింగ్‌కు మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ బిందు ఎస్. రోనాల్డ్ ముఖ్య చుట్టం గా వచ్చింన్రు. ఆమె మాట్లాడుతూ.. "మారుతున్న కాలానికి తగ్గట్టు లా లెక్చరర్లు కూడా కొత్త టెక్నాలజీని, కొత్త తిప్పలను నేర్చుకోవాలి" అని చెప్పింది.కాలేజీ ప్రొఫెసర్ డైరెక్టర్ పూజారి రవిశేఖరరాజు మాట్లాడుతూ.. లెక్చరర్లు అందరూ ఇట్ల కలిసి కొత్త విషయాలు నేర్చుకోవడం మస్తు మంచి విషయమన్నారు. అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ అక్బర్ ఖాన్ ఐదు రోజుల రిపోర్టును చదివి వినిపించారు, అసిస్టెంట్ ప్రొఫెసర్ సయన్ దాస్ అందరికీ థ్యాంక్స్ చెప్పడంతో ప్రోగ్రాం సక్సెస్ ఫుల్‌గా ముగిసింది.

# అంబర్‌పేటల పీర్ల పండగ..

## దట్టీలు ఎక్కించిన బీఆర్ఎస్ లీడర్ మల్లికార్జున్ యాదవ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 26:** మొహరం పండగ సందర్భంగా అంబర్‌పేట అలీ కేఫ్ ఓల్డ్ దుర్గా నగర్‌లోని పంజే అషూర్ ఖానాలో పీర్ల జాతర మస్తుగ నడిచింది. ముతావలి షేక్ యూసుఫ్ బాబా ఆధ్వర్యంలో ఈ పీర్లను బీఆర్ఎస్ ఉద్యమకారుడు మల్లికార్జున్ యాదవ్ దర్శించుకుని, దట్టి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. హిందువులు, ముస్లింలు అందరూ కలిసి భారీ సంఖ్యలో వచ్చి పీర్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ.. "మనకాడ కులమతాల పంచాయితీ లేకుండా



అందరూ కలిసి పీర్లను దర్శించుకోవడం ఎప్పటి నుంచో వస్తున్న ఆనవాయితీ. జనాలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలే" అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ మొహమ్మద్ సద్దాం హుస్సేన్, ఇబ్రహీం, హరీష్ ఉన్నరు.

# తలకాయలపై ఆపిల్స్ పెట్టి.. హ్యాండ్ చాప్‌తో ఇరగ్గొట్టింండ్రు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 26:** డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జీవీఆర్ కరాటే అకాడమీ మస్తు గట్టి రికార్డు కొట్టింది. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ముందర అకాడమీ ఫౌండర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి తన కరాటే దెబ్బ చూపించింన్రు.




ఆరుగురు స్టూడెంట్స్ తలపై పెట్టిన 26 ఆపిల్స్‌ను.. కేవలం 36 సెకన్ల చేత్తో కొట్టి ముక్కలు చేసింన్రు.భార్గవ సాయి, ప్రణీత్, నైతిక్ రెడ్డి, సంజన, తన్వి, చిన్మయి ప్రియ అనే పిల్లలు అస్సలు భయం లేకుండా తలపై ఆపిల్స్ పెట్టుకుని గట్టి ధైర్యం చూపించిన్రు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. "సమాజానికి మంచి మెసేజ్ ఇస్తూ, ఇంత తక్కువ టైంల, ఫుల్ కాన్సంట్రేషన్‌తో ఈ రికార్డు చేయడం మస్తు గ్రేట్" అని మెచ్చుకున్నారు. పిల్లల ధైర్యాన్ని కూడా పొగిడింన్రు.

అయితే... ఈ ప్రోగ్రాంకు మాజీ కార్పొరేటర్లు మహాలక్ష్మి రామన్ గౌడ్, ఉమా రమేష్, రమేష్ యాదవ్, డాక్టర్ కృష్ణా రెడ్డి, కోట్ల నిరంజన్ రెడ్డితో పాటు అకాడమీ బ్లాక్ బెల్ట్స్ కరీమ్, అమృత, సంతోషిణి, రాజు వచ్చి గోపాల్ రెడ్డి, పిల్లలను అభినందనిం చారు. "యువత డ్రగ్స్ పాడుగాను.. వాటికి దూరంగా ఉండి, కరాటే, ఆటలతో మస్తుగ తయారవ్వాలె" అని అకాడమీకి పిలుపునిచ్చిన్రు...

# తెలంగాణల సరఫరా తిప్పలు ఉండవు..

## కేంద్రం సరుకు అంతా రెడీ చేసింది: కిషన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ , జూన్ 26:** ఇప్పుడు నడుస్తున్న ఖరీఫ్ సీజన్లలో తెలంగాణ రాష్ట్రానికి ఇంధన షార్టేజ్ అస్సలు రాకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కరాఖండిగా చెప్పింన్రు. దునియా మొత్తం ఏవేవో గొడవలు నడుస్తున్నాయి, గ్యాస్ రేట్లు అటు ఇటు అవుతున్నా, మందులు తయారు చేసే దేశాలు సంది దిగుమతులు తగ్గుతున్నా.. మన ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ దేశంలో ఇంధనం



కొరత రాకుండా గట్టి పట్టుదలతో ఉంటుందని ఆయన గుర్తు చేశారు. మార్కెట్ల సంది గ్యాస్ కొని మరీ.. మన దేశంలోనే యూరియా తయారీని మస్తుగా పెంచినట్లు మంత్రి చెప్పారు.

టైం చూసి ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణతో పాటు దేశమంతటా యూరియా, ఇతర పదార్థాలు కావాల్సినంత దొరుక ఆహార కేంద్రమంత్రి భరోసా ఇచ్చారు. పోయిన రబీ (2025-26) సీజన్లలో కూడా అనుకున్న దానికంటే ఎక్కువ ఎరువులను కేంద్రం సప్లై చేసిందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

జనరల్ న్యూస్

శుక్రవారం, జూన్ 26, 2026



# ఈ వారంలోనే కేంద్ర క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ.. రాష్ట్రపతిని కలిసిన అమిత్ షా

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:** ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని మంత్రివర్గంలో కీలక మార్పులు జరగబోతున్నట్లు సమాచారం. ఈ వారమే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అంశంపై వివరించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా కలిశారు. మరోవైపు బీజేపీలోనూ సంస్థాగత నిర్మాణంలో మార్పులు జరగనున్నాయి. కేంద్రం మంత్రివర్గంతోపాటు బీజేపీ కేంద్ర పదవుల్లోనూ మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనిపై బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ చర్చలు, సంప్రదింపులు జరుపుతున్నారు. తన కొత్త టీంను ఎన్నుకునే పనిలో ఉన్నారు. బీజేపీలో పదవుల నియామకం, మార్పులు వంటివి ఈ నెలాఖరులోపు పూర్తవుతాయి. మంత్రివర్గంలో మార్పులు, చేర్పుల గురించి కొందరు కేంద్ర మంత్రులతో కూడా నితిన్ నబిన్ ఇదివరకే మాట్లాడినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్, బీజేపీ కార్యవర్గాన్ని కూడా ఇటీవల మార్చిన సంగతి తెలిసిందే. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని యూపీ బీజేపీ కార్యవర్గంలో మార్పులు చేశారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రివర్గ పునర్వ్యస్థీకరణకు సంబంధించి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొందరు మంత్రులకు ఇటీవల పార్టీ పరమైన బాధ్యతల్ని కూడా అధిష్టానం అప్పగించింది. ఇటీవలే కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ తన పదవికి రాజీనామా చేశారు.





## తెలంగాణ కొత్త సీఎస్‌గా.. సంజయ్ జాజు నియామకం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 26:** తెలంగాణకు కొత్త సీఎస్ వచ్చారు. తెలంగాణ సీఎస్‌గా 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు నియామకం అయ్యారు. జూన్ 30వ తేదీతో ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న రామకృష్ణరావు పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో సంజయ్ జాజు సీఎస్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా ఉన్న సంజయ్ జజును ఇటీవలే కేంద్ర సర్వీస్‌ల నుంచి రిలీవ్ అయ్యారు. ఈయన గత 15 సంవత్సరాలకు పైగా కేంద్ర డిప్యుటేషన్‌పై ఉన్నారు. ఈయన గతంలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను జీహెచ్ఎంసీగా మార్చక ముందు, దానికి కమిషనర్‌గా పనిచేశారు. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా, విశాఖపట్నం కమిషనర్‌గా కూడా పనిచేశారు. ఇప్పుడు తాజాగా తెలంగాణ కేడర్‌కు చెందిన సంజయ్ జాజునునే సీఎస్‌గా తిరిగి తీసుకురావడంతో రాబోయే ఎన్నికల ముందు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించడాన్ని ప్రతిబింబిస్తుంది.

## 27 రోజుల జైలు నిర్బంధం తర్వాత.. కేటీఆర్‌ను కలిసిన బాల్క సుమన్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 26:**
దాదాపు నెల రోజుల పాటు జైల్లో ఉన్న చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ గురువారం సాయంత్రం చంచల్‌గూడ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈరోజు ఆయన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఆయనపై కేసు నమోదయింది. ఈ క్రమంలోనే ఆయనను అరెస్ట్ చేశారు. ఈ కేసుల వల్ల ఆయన ఏకంగా 27 రోజుల పాటు జైల్లో గడపాల్సి వచ్చింది. కేటీఆర్‌ను కలిసిన సందర్భంగా... తన జైలు అనుభవాలు, తదుపరి న్యాయపోరాటం గురించి



చర్చించారు. ఈ కష్టకాలంలో పార్టీ తనకు అండగా నిలిచినందుకు కేటీఆర్‌కు థాంక్స్ చెప్పారు. బాల్క సుమన్‌ను కేటీఆర్ ఆత్మీయంగా హత్తుకుని, ధైర్యం చెప్పారు.

## తుంగభద్ర జలాలు: రేవంత్ సర్కార్‌పై రాంచందర్ రావు ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 26:**
తుంగభద్ర ప్రాజెక్టు నుంచి తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టతనివ్వాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్‌తో జరిగిన చర్చల్లో ఏయే అంశాలను ప్రస్తావించారో వివరాలను బహిర్గతం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలోని హోస పేటలో ఉన్న తుంగభద్ర డ్యామ్‌కు ఇటీవల 33 కొత్త స్పిల్‌వే గేట్లను అమర్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ముఖ్యమంత్రులతో పాటు కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్ హాజరయ్యారు. గేట్ల ఏర్పాటును స్వాగతిస్తున్నామని, అయితే తెలంగాణకు దక్కాల్సిన నీటి కేటాయింపులపై కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని రామచంద్రరావు సూచించారు. రెండు కీలక ప్రాజెక్టుల కింద తెలంగాణకు 15.9 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా, అధికారిక లెక్కల



ప్రకారం కేవలం 5 టీఎంసీలు మాత్రమే అందుతున్నాయని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# అయోధ్య విరాళాల చోరీ కేసులో కీలక పరిణామం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:** రామమందిర విరాళాల దుర్వినియోగం కేసు దర్యాప్తు కొనసాగుతున్న వేళ శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ట్రస్ట్ చీఫ్ చంపత్‌రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రా శుక్రవారం తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ కేసులో ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేసిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అరెస్టైన వారిలో నగదు లెక్కింపు సిబ్బంది, లెక్కింపు ప్రక్రియ ఇన్‌ఛార్జి, పర్యవేక్షించిన రిటైర్డ్ బ్యాంకర్‌తో పాటు చంపత్‌రాయ్



డ్రైవర్, సన్నిహితుడు రామశంకర్ యాదవ్ అలియాస్ టిన్నూ కూడా ఉన్నారు.

ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రాథమిక నివేదిక ఆధారంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అనంతరం శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిందితులపై చోరీ, నమ్మకద్రోహం, మోసం, నేరపూరిత కుట్ర తదితర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రాహుల్ గాంధీపై ‘మిస్సింగ్’ పోస్టర్లు...

### బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:** ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తరచూ చేపడుతున్న విదేశీ పర్యటనలను లక్ష్యంగా చేసుకుని బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ మేరకు ‘మిస్సింగ్ రాహుల్ (లాపతా రాహుల్)’ పేరుతో సరికొత్త పోస్టర్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆయన పర్యటనల కోసం చేస్తున్న ఖర్చులపై ప్రశ్నలు సంధిస్తూ సామాజిక మాధ్యమాల్లో ఈ క్యాంపెయిన్‌ను ఉద్ధృతం చేసింది. ఈ ప్రచారంలో భాగంగా పలు సినిమా పోస్టర్లను మార్ఫింగ్ చేస్తూ బీజేపీ నేతలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. “ఛడ్ దే ఇండియా”, “రాహుల్ ఇన్ పారిస్”, “పరదేశ్” వంటి పేర్లతో వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాను ‘పర్యటనల నేత’గా మార్చాలని కొందరు బీజేపీ అధికార ప్రతినిధులు ఎద్దేవా చేశారు. ఢిల్లీ బీజేపీ యూనిట్ “స్వదేశ్ వర్సెస్ పరదేశ్” పేరుతో పోస్టర్ విడుదల చేయగా, గోవా బీజేపీ రాహుల్ గాంధీ థాయ్‌లాండ్‌లో విహారయాత్ర చేస్తున్నారా? అంటూ ప్రశ్నించింది.

## వెనెజువెలాకు భారత్ భారీ సాయం.. ‘ఆపరేషన్ అమిస్తాద్’ ప్రారంభం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:**
వరుస భూకంపాలతో తీవ్రంగా నష్టపోయిన వెనెజువెలాకు భారత్ అండగా నిలిచింది. బాధితులకు అత్యవసర సాయం అందించేందుకు ‘ఆపరేషన్ అమిస్తాద్’ (స్పానిష్‌లో అమిస్తాద్ అంటే స్నేహం) పేరుతో ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. ఈ మేరకు భారత వైమానిక దళానికి చెందిన రెండు సీ-17 గ్లోబ్‌మాస్టర్ విమానాల్లో వైద్య బృందం, భీష్మ క్యూబ్‌లు, మందులు, ఇతర సహాయ సామగ్రిని పంపింది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. వెనెజువెలా ప్రజలకు ఈ క్లిష్ట సమయంలో భారత్ అండగా ఉంటుందని




స్పష్టం చేశారు. సహాయక బృందంలో 60 పారా ఫీల్డ్ హాస్పిటల్‌కు చెందిన 41 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో తొమ్మిది మంది వైద్యులు ఉన్నారు. అత్యవసర వైద్యం, శస్త్రచికిత్సలు, ఇతర ఆరోగ్య సేవలు అందించేందుకు వీరు సిద్ధంగా ఉన్నారు. విదేశాంగ శాఖ అందించిన సుమారు ఆరు టన్నుల వైద్య సామగ్రి కూడా వెంట తీసుకెళ్లారు. అలాగే ఆరోగ్య మైత్రి ప్రాజెక్టు కింద రూపొందించిన రెండు భీష్మ క్యూబ్‌లను కూడా పంపించారు. ఇవి విపత్తుల సమయంలో తాత్కాలిక ఆసుపత్రులుగా ఉపయోగపడే ఆధునిక వైద్య యూనిట్లు ఉన్నాయి.

## భూకంప శిథిలాల్లో శిశువు జననం..

### వెనిజువెలాలో హృదయవిదారకర ఘటన..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:**
నిమిషం తేడాతో సంభవించిన రెండు భూకంపాల వల్ల వెనిజువెలా అతలాకుతలమైంది. లా గువైరా రాష్ట్రంలో తీవ్ర నష్టం జరిగింది. అనేక బిల్డింగ్‌లు నేలమట్టం అయ్యాయి. ఆ శిథిలాల కింద ఓ గర్భిణి.. మగపిల్లాడికి జన్మనిచ్చింది. బుధవారం సాయంత్రం వెనిజువెలాలో జంట భూకంపాలు నమోదు అయిన విషయం తెలిసిందే. అయితే శిథిలాల్లో చిక్కుకున్న ఓ మహిళ.. శిశువుకు జన్మనిచ్చింది. సుమారు రెండు రోజల పాటు శిథిలాల కింద ఉన్న ఆమెను బయటకు తీశారు. స్థానికులు ఆమెకు ఆ శిథిలాల్లోనే పురుడు పోశారు. శిథిలాల్లో చిక్కుకున్న ఆ మహిళ ఎంత ప్రసవ వేదన అనుభవించిందో..తాజా సమాచారం ప్రకారం వెనిజువెలాలో భూకంపాల వల్ల మృతిచెందిన వారి



బిల్డింగ్ శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు.

## ఆపరేషన్ సింధూర్‌లో ఆరుగురు సైనికులు వీరమరణం..

### తొలిసారి పేర్లను వెల్లడించిన ప్రభుత్వం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:**
కిస్థాన్‌లో ఉగ్రమూకల్ని అంతం చేసేందుకు భారత సైన్యం గత ఏడాది మే నెలలో ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో ఆరుగురు భారతీయ సైనిక సిబ్బంది మృతిచెందినట్లు ఇవాళ ప్రభుత్వం పేర్కొన్నది. ఆ ఆపరేషన్‌లో వీరమరణం పొందిన ఆ సైనికులు పేర్లను కూడా వెల్లడించారు. దేశ రాజధానిలో ఉన్న జాతీయ యుద్ధ స్మారకంపై ఆ ఆరుగురు



సైనికుల పేర్లను చేర్చనున్నట్లు సైన్యం తెలిపింది. మిలిటరీకి చెందిన సుబేదార్ మేజర్ పవన్ కుమార్, రైఫిల్‌మాన్ సునిల్ కుమార్, లాన్స్ నాయక్ దినేశ్ కుమార్, అగ్నివీర్ మురళీ నాయక్, హవిల్దార్ సునిల్ కుమార్ సింగ్‌తో పాటు భారతీయ వైమానిక దళానికి చెందిన సురేంద్ర కుమార్ ఉన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు వీర సైనికులతో పాటు 2025లో జరిగిన వివిధ మిలిటరీ ఆపరేషన్స్‌లో అమరులైన సైనికుల పేర్లను రిలీజ్ చేశారు. నేషనల్ వార్ మెమోరియల్‌లో ఉన్న త్యాగ చక్ర వద్ద ఆ ఆరుగురు సైనికుల పేర్లను రాయనున్నారు. పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద క్యాంపులపై గత ఏడాది మే 7వ తేదీన భారతీయ సైనిక దళాలు అటాక్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆపరేషన్ సింధూర్‌ను పాక్ తిప్పికొట్టే ప్రయత్నం చేసింది. ఆ సమయంలో డ్రోన్ దాడులు, షెల్లింగ్, వైమానిక అటాక్‌లు జరిగాయి. రెండు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు భీకర ఘర్షణ జరిగింది. ఆ తర్వాత మే 10వ తేదీన వార్ ముగిసింది.

## తమిళనాడులో సరికొత్త చరిత్ర..

### పుట్టిన ప్రతి బిడ్డకూ 1 గ్రాము బంగారు ఉంగరం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే సీఎంగా ప్రమాణ స్వీకారం తర్వాత విజయ్ సంచలన నిర్ణయాలు తీసుకుంటూ నిత్యం వార్తల్లోకి ఎక్కుతున్నారు. ఈ క్రమంలో విజయ్.. నేతృత్వంలోని ప్రభుత్వం ఒక విప్లవాత్మక, చారిత్రాత్మక సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఆసుపత్రులలో జన్మించే ప్రతి పసిబిడ్డకు ఒక గ్రాము బంగారు ఉంగరాన్ని ఉచితంగా బహుమతిగా ఇచ్చే ‘తాయ్‌మామన్ తంగ మోధిరం తిట్టం’ పథకాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.

ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని రాబోయే సెప్టెంబర్ 15న ముఖ్యమంత్రి విజయ్ అధికారికంగా ప్రారంభించ



నున్నారు. తమిళ సంస్కృతిలో పుట్టిన బిడ్డను ఆహ్వానిస్తూ మేనమామ ఇచ్చే ‘తాయ్‌మామన్ సీర్’ (మేనమామ కానుక) సంప్రదాయానికి ప్రతీకగా ఈ పథకానికి నామకరణం చేశారు.

## డెన్మార్క్‌లో అజాన్‌పై బ్యాన్.. ఇస్లామీకీకరణపై ఆందోళన..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:** డెన్మార్ ప్రభుత్వం తమ దేశంలో పెరుగుతున్న ముస్లిం జనాభా, ఇస్లామీకరణకు వ్యతిరేకంగా కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ప్రార్థనల కోసం పిలిచే “అజాన్”ను దేశవ్యాప్తంగా బ్యాన్ చేయాలని డెన్మార్క్ ప్రభుత్వం భావిస్తోంది. డెన్మార్క్ వలసల వ్యవహారాల మంత్రి మోర్టెన్ బోడ్‌స్కోవ్ మాట్లాడుతూ, దేశంలోని కొన్ని ప్రాంతాలు “ఇస్లామాబాద్ శివార్లలా మారుతున్నాయి” అనే భావన కలుగుతోందని అన్నారు. డెన్మార్క్ ఇళ్ల పైకప్పులపై అజాన్ వినిపించకూడదు, దీనికి మా దేశంలో స్థానం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం డెన్మార్ మొత్తం జనాభాలో ముస్లింలు 5 శాతం ఉన్నారు. ఆ దేశంలో అతిపెద్ద మైనారిటీ వర్గంగా ఉన్నారు. ప్రధాని మెట్టే ఫ్రెడరిక్సెన్ ప్రభుత్వం డెన్మార్‌లో యూరప్‌లోనే అత్యంత కఠినమైన వలస విధానాన్ని అమలు చేస్తోంది. బహిరంగ ప్రదేశాల్లు



బురఖా ధరించడంపై నిషేధం విధించింది. విద్యా సంస్థల్లో ప్రార్థనా గదుల్ని తొలగించాలని ఆదేశించింది. అయితే, డెన్మార్‌లో అజాన్ నిషేధం గురించి చర్చించడం ఇదే తొలిసారి కాదు. 2020, 2025 సంవత్సరాల్లో కూడా ఇలాంటి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ అవి పార్లమెంట్ దశకు చేరుకోలేదు.




## కలిసికట్టుగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దాం!’


### భారత్-యూఎస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో నిర్ణయం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:**
భారత్, అమెరికా సంబంధాలలో కీలక పరిణామం జరిగింది. ఇరు దేశాల వ్యూహాత్మక సాంకేతిక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే ప్రయత్నంలో భాగంగా భారత్, అమెరికాలు ఒక రహస్య రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించాయి. ఈ మీటింగ్‌లో ఇరు దేశాల సీనియర్ ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక నాయకులు పాల్గొని ఏఐ, సెమీకండక్టర్ సరఫరా గొలుసులు, కీలక ఖనిజాల రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ సమావేశంలో కలిసికట్టుగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దామని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఈ మీటింగ్ ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ అమెరికాలోని భారత రాయబార కార్యాలయం శుక్రవారం ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది.

## ఒన్ ప్లస్ ఒన్ ఆఫర్ లాంటి అరుదైన పెండ్లి.. ఒకే వేదికపై ముచ్చటైన 'క్వాడ్రఫుల్ వెడ్డింగ్'!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:** అరెగట్ల సూస్తరేంది బాయ్.. అది ఫొటోషాప్ గారడీ కాదు.. ఒకే ఫొటోను రెండు సార్లు ప్రింట్ కొట్టి అంటించిన ఈ బొమ్మ నిజమైన పెండ్లి ముచ్చటే.. ఒకే లగ్గం.. ఒకే వేదిక.. ఇద్దరు కవల అన్నదమ్ములు, ఇద్దరు కవల అక్కాచెల్లెళ్లను చేతులు పట్టి ఏడడుగులు నడిపిన అరుదైన 'క్వాడ్రఫుల్ వెడ్డింగ్' ఇది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ టౌన్‌లో ఉండే మామిడిపల్లికి చెందిన తరుణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు కావల అన్నదమ్ములు. వీళ్లకు జోడీగా.. నిర్మల్ జిల్లా నరసాపూర్ మండలం టింబుర్ని గ్రామానికి చెందిన స్పందన, స్ఫూర్తి అంటే కవల అక్కాచెల్లెళ్లు దొరికింద్రు. ఇక ఇంకేముంది.. ఈ నలుగురి జాతకాలు కుదరడంతో, పెద్దమనుషులు కలిసి పెండ్లి కుదిర్చింద్రు. నిర్మల్ జిల్లా ఆసుపత్రిని ఓ ఫంక్షన్ హాల ఈ పెండ్లి జాతర అత్యంత వైభవంగా జరిగింది. పెండ్లి పీటల మీద కూర్చున్న రెండు జంటలను చూసి వచ్చిన చుట్టాలు, దోస్తులు ఒక్క నిమిషం అవాక్కయ్యింద్రు. ఒకే జంట పెండ్లి ఫొటోలను రెండు రకాలుగా తీసి పక్కపక్కన పెట్టినట్టు.. ఈ రెండు కవల జంటలు అచ్చుగుద్దినట్టు ఒకేతీరుగా కనిపించి అందరినీ మురిపించింది. అరే.. ఇద్దరు మొగుళ్ళు ఒకేలా ఉన్నారు, ఇద్దరు పెండ్లాలు ఒకేలా ఉన్నారు.. ఎవరి జోడీ ఏదో కనుక్కోవడం కష్టమే" అంటూ పెండ్లికి వచ్చిన జనం నవ్వుకుంటూ, ఈ అరుదైన వేడుకను కండ్లారా చూసి మురిసిపోయారు. కొత్త జంటలు నూరేళ్లు చల్లగా ఉండాలని అందరూ దీవించింద్రు.



## హాట్ బ్యూటీ సోఫీ చౌదరి కిరాక్ ఫొటోస్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 26:** సోఫీ చౌదరి.. టెలివిజన్ ప్రజెంటర్, గాయని, నటి, మోడల్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఆమె బహుముఖ ప్రజ్ఞాశాలి. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకొని లక్షలాది ప్రేక్షకులకు దగ్గరైన ఈ హాట్ బ్యూటీ.. ఇన్‌స్టాగ్రామ్‌లో హాట్ ఫోటోలు పెడుతూ కుర్రాళ్ల గుండెల్ని పిండేస్తూ ఉంటుంది. తన అంగాంగ ప్రదర్శన చేస్తూ హీటెక్కిస్తుంది.

## త్రిష మెడలో ఉన్న ఆ పచ్చలహారం..

### పెళ్లిలో కళ్లన్నీ దాని పైనే...




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 26:** సాధారణంగా పెళ్లిళ్లకు సామాన్య ప్రజలు కూడా ఒరిజినల్ బంగారం, వజ్రాలు, కెంపులతో కూడుకున్న ఆభరణాలను ధరించేందుకు ప్రాధాన్యతనిస్తుంటారు. చుట్టాల దగ్గర హొయలు పోయేందుకు గృహిణులకు ఇదో మంచి అవకాశం. పిచ్చి బంగారంగా చెప్పుకునే నాశిరకం రోల్డ్ గోల్డ్ ని అస్సలు ఉపయోగించేందుకు ఇష్టపడరు. ఇప్పుడు ఖుష్బూ కుమార్తె ప్రీ-వెడ్డింగ్ వేడుకల్లో స్టార్ హీరోయిన్ త్రిష క్రిష్ణన్ ధరించిన ఆ అద్భుతమైన పచ్చల హారం (ఎమరాల్డ్ అండ్ డైమండ్ నెక్లెస్) ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఆభరణం ఒరిజినలేనా? అంటూ ఒక డిస్కషన్ మొదలైంది. అయితే ఈ ఆభరణం చూడటానికి సాదాసీదాగా కనిపించినా కానీ, త్రిష రేంజు నటికి రోల్డ్ గోల్డ్ ధరించాల్సిన అవసరం లేనే లేదు. జ్యువెలరీ మార్కెట్ నిపుణుల అంచనా ప్రకారం దీని విలువ సుమారు రూ. 1.5 కోట్ల నుండి రూ. 3 కోట్ల వరకు ఉండే అవకాశం ఉంది. ఈ హారం అంత ఖరీదు ఉండటానికి గల ప్రధాన కారణాలు కూడా విశ్లేషిస్తున్నారు.

## ప్రభాస్ అభిమానులకు భారీ గుడ్ న్యూస్..

### బిగ్గెస్ట్ అప్డేట్‌తో సోషల్ మీడియా షేక్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 26:** దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' రెండు భాగాలుగా వచ్చి బాక్సాఫీసును షేక్ చేసిన విషయం తెలిసిందే. ప్రభాస్, రానా, అనుష్క, తమన్నా, సత్యరాజ్, రమ్యకృష్ణ వంటి స్టార్స్ నటించిన ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా కలెక్షన్ల వర్షం కురిపించడమే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా టాలీవుడ్ సత్తాను తెలిసేలా చేశాయి. ఇదిలా ఉంటే, తాజాగా ఎవరూ ఊహించని ఒక మైండ్ బ్లోయింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా 'బాహుబలి: ది టార్చ్ బేరర్' స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ఒక ప్రమోషనల్ వీడియోలో రెబల్ స్టార్ ప్రభాస్ స్వయంగా ఒక క్రేజీ గుడ్ న్యూస్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినిమా లవర్స్ ఎవరూ అస్సలు ఊహించని విధంగా 'బాహుబలి-3' రాబోతోందని ప్రభాస్ అధికారికంగా ప్రకటించారు. మీ అందరి కోసం బాహుబలి 3 వస్తోంది అంటూ ప్రభాస్ చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న ప్రభాస్ ఫ్యాన్స్, నెటిజన్లు ఫుల్ ఖుషీ అవుతున్నారు.





## నాజూకు అందాలతో నేహా శెట్టి.. గ్లామరస్ ఫొటోలు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 26:** టిల్లు బ్యూటీ నేహా శెట్టి నాజూకు అందాలతో కుర్రకారును పడేస్తోంది. తాజాగా ఈ బ్యూటీ సెమీ ట్రెడిషనల్ లుక్‌లో అదరగొట్టేసింది. ఆ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరి లేట్ ఎందుకు మీరు కూడా చూసేయండి.



### ప్రకృతి పావని వలపుల జాతర..

## అందాలతో మైమరిపిస్తోందిగా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 26:** హాట్ హాట్ ఫోజులతో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తోంది ప్రకృతి పావని. రోజు రోజుకు ఈ బ్యూటీ అందాల డోస్ రెట్టింపు చేస్తూ మైమరిపిస్తోంది. అందాల వడ్డింపులో ఏ మాత్రం తగ్గడం లేదు. హద్దులు పక్కన పెట్టేసి రెచ్చిపోతుంది.

## ఖాకీల 'కామ' పురాణం..

### ఆఫీసులనే లవ్వాట.. కెమెరా సాక్షిగా ఇద్దరు సస్పెండ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:** పోలీసోళ్లు అంటే ఎట్లుండాలె? సమాజానికి ఆదర్శంగా ఉండాలి. ఎవడైనా తప్పు చేస్తే పట్టుకుని బొక్కల వెయ్యాలె. కానీ ఇక్కడ కథ రివర్స్ అయింది. మన రక్షక భటులు కామంతో కళ్లు మూసుకుపోయి, డ్యూటీ టైంలో ఆఫీసునే పార్కు అనుకుని రొమాన్స్ షురూ చేసింద్రు. దీనికి సంబంధించిన లవ్ స్టోరీ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ తిరుగుతోంది. ఈ ఘోరం ఎక్కడ జరిగిందో పక్కాగా తెల్వదు



కానీ, వీడియో మాత్రం నెట్టింట్లో మస్తు హల్ చల్ చేస్తుంది. ఒక పోలీస్ స్టేషన్ ఆఫీసుల కంప్యూటర్ ముందు కూర్చుని ఓ పోలీస్ క్లర్క్ సారు ఎంతో కొంత పని చేస్తున్నాడు. అంతలోనే అక్కడికి ఒక లేడీ కానిస్టేబుల్ ఎంట్రీ ఇచ్చింది. ఇంకేముంది.. 'డ్యూటీ గియ్యుటి పక్కన పెట్టు' అన్నట్టు ఆ సారు మీద వాలిపోయింది. ముద్దులు, ముచ్చట్లతో ఇద్దరూ రెచ్చిపోయింద్రు. అయినా వీళ్ల తెలివి తెల్లారినట్టే.. తలకాయ పైన సీసీటీవీ కెమెరా కనిపిస్తున్నా కూడా అస్సలు తగ్గేదేలే అన్నట్టు లవ్ లో మునిగిపోయింద్రు. కొద్దిసేపటి తర్వాత 'అరె కెమెరా ఉంది కదా' అని గ్యాప్ ఇచ్చి.. అది పడని ఒక మూలకు పోయి కూర్చున్నారు. వీడియోలిద్దరూ సివిల్ డ్రెస్సులనే ఉన్నారు. ఈ 'సయ్యాటల' వీడియో కాస్తా ఎస్పీ సారు దాకా పోయింది. దాంతో ఆయనకు మండుకొచ్చింది. "పోలీస్ యూనిఫాం గౌరవం తీస్తారా? ఆఫీసులనే ఇట్లాంటి చిల్లర పనులు చేస్తారా?" అని గట్టిగనే క్లాస్ పీకి.. ఇద్దరినీ లైన్ లో పెట్టి సస్పెండ్ చేసింద్రట. తప్పులను అడ్డుకోవాల్సినోళ్లే ఇట్లా ఆఫీసులను లవర్స్ పార్కులు చేస్తే.. ఇక జనాలు ఎక్కడికి పోవాలె భయ్యా!

## శవమైపోతే మోసేటోడు లేడు.. సైకిల్‌పైనే ముసలామె లాస్ట్ జర్నీ!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:** బతుకంత ఆటుపోట్లను తట్టుకుని నిలబడ్డా.. సావుకైనా సక్కగ నలుగురి భుజాల మీద పోవాలని పెద్దలు చెప్తారు. కానీ, ఆ ఊళ్లే మానవత్వం ముప్పావు వంతు సచ్చిపోయినట్టుంది. కడసారి చూపుకు కాదు గదా.. కనీసం పాడె మొయ్యడానికి కూడా నలుగురు మనుషులు ముందుకు రాలేదు. ఆఖరికి ఆ ముసలవ్వ శవాన్ని సైకిల్‌కు కట్టేసి శ్మశానానికి గుంజుకపోయిన ఈ దారుణమైన సంఘటన చూస్తే కండ్లల్ల నీళ్లొస్తయి, సమాజం మీద కోపమొస్తది. ఈ ఏడిపించే ముచ్చట ఒడిశా రాష్ట్రంలో జరిగింది. బరగఢ్ జిల్లా పైకమాల్ బ్లాక్ కంటపడ గ్రామానికి చెందిన జయంతి బచ్చా అనే అవ్వ అనారోగ్యంతో గురువారం పొద్దుగాల కన్నుమూసింది. ఎనిమిది కిందనే కొడుకు సచ్చిపోవడంతోని ఆ ఇల్లు లెంపలేసుకుంది. మగ దిక్కు లేక, రూపాయి చేతిల లేక ఆ కుటుంబం అల్లాడిపోయింది. అవ్వ సచ్చిపోయాక అంత్యక్రియలు చేద్దామంటే పాడె మొయ్యడానికి ఒక్కడంటే ఒక్కడు కూడా రాలేదు. సర్కారు ఫ్రీ అంబులెన్స్ పిలుద్దామన్నా టైంకు దొరికింది. ఇగ చేసేదేం లేక, దిక్కుతోచని స్థితిలో ఆ అవ్వ మనవడు శుభం బచ్చా, కూతురు వాసంతి బచ్చా, కోడలు యజ్ఞాసిని కలిసి.. ఇంట్ల ఉన్న పాత సైకిల్‌కు శవాన్ని తాళ్లతోని గట్టిగ కట్టేసింద్రు. దాన్ని పట్టుకుని నెట్టుకుంటూ శ్మశానానికి తీసుకపోయింద్రు. ఈ ఘోరాన్ని చూసి చలించిపోయిన కొందరు స్థానికులు ఆఖరికి అంత్యక్రియలు పూర్తి చేయడానికి సాయం చేసింద్రు. పైసల్లేకపోతే బతుకే కాదు.. సావు కూడా ఇంత బరువైపోతదా అని ఈ సంఘటన చూసినోళ్లంతా కన్నీళ్లు పెట్టుకుంటుంద్రు.

### తాగుబోతు మొగుడు నాకొద్దు : పెళ్లిపీటల మీదనే

## పెండ్లికొడుకు చెంప పగలగొట్టిన పెండ్లికూతురు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 26:** పెళ్లి అనేదే ఒక పెద్ద ముచ్చట. కానీ ఆ పవిత్రమైన ముహూర్తానికే మందుకొట్టి వస్తే ఏ ఆడపిల్లైనా ఎందుకు ఊరుకుంటది? ఛత్తీస్‌గఢ్‌ల జరిగిన ఈ పంచాయితీ ఇప్పుడు సోషల్ మీడియాలో మస్తు హాట్ టాపిక్‌గా మారింది. జంజ్‌గీర్-చంపా జిల్లా కోస్మాండా గ్రామానికి చెందిన ముస్కాన్ (22) అనే అమ్మాయికి, సంత్ రామ్ (24) అనేటోడితో జూన్ 23న పెళ్లి నిశ్చయమైంది. పెళ్లి టైం అయింది.. బరాత్ వచ్చింది. కానీ మన పెండ్లి కొడుకు సారు మాత్రం ఫుల్లుగా తాగి, కనీసం నిలబడలేని స్థితిలో తూలుకుంటూ పెళ్లి మండపానికి వచ్చాడు. అది చూసిన పెండ్లికూతురు ముస్కాన్‌కు ఎక్కడలేని కోపమొచ్చింది. ముందే 'ఛెళ్లున' వాని చెంప పగలగొట్టి.. "ఈ తాగుబోతుగాడిని నేను పెళ్లి చేసుకోను" అని తెగేసి చెప్పింది.



దాంతో పెళ్లి క్యాన్సల్ అయింది. నిశ్చితార్థం అప్పుడు కూడా వీడు ఇట్నే తాగి వస్తే.. "ఇంకెప్పుడు తాగను" అని ఒట్టేసిండట. తీరా పెళ్లి రోజే మళ్ల బుద్ధి బుడతడై తాగి వచ్చేసరికి అమ్మడు అస్సలు తగ్గలేదు. ఈ పంచాయితీతోని ఇరు వర్గాల మధ్య లడాయి జరిగి, తలకాయలు పగిలి, ఆఖరికి పోలీసులు ఎంట్రీ ఇచ్చింద్రు. పెళ్లి ఖర్చుల కింద పెండ్లికొడుకు తరపోళ్లు రూ. 3 లక్షలు కట్టేటట్టు పంచాయితీ తెంచారు. 10వ తరగతి దాకా చదివిన ముస్కాన్.. ఇకముందు ఇంకా చదువుకుంటానని చెప్తుంది. తాగుబోతోడికి తగిన బుద్ధి చెప్పి, ధైర్యంగా నిలబడ్డందుకు జిల్లా ఎస్పీ గారు కూడా ఆమెను శాలువా కప్పి మరీ సత్కరించింద్రు. "సరిగ్గా బుద్ధి చెప్పింది రా బాయ్.. ఆడపిల్లలంటే ఇట్లుండాలె" అని ఊరోళ్లంతా ముస్కాన్‌ను మస్తు మెచ్చుకుంటున్నారు.

## బోల్డ్ షోతో రెచ్చిపోతూ.. రితూ వర్మ



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 26:** తెలుగు చిత్ర పరిశ్రమలో తన అందం, అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న కొద్ది మంది నటీమణులలో రితూ వర్మ ఒకరు. ట్రెడిషనల్ లుక్స్ మరియు క్యూట్ నటనతో ఆకట్టుకున్న హీరోయిన్ రీతూ వర్మ, ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో తన గ్లామర్ డోస్ పెంచింది. ఎన్నడూ లేని విధంగా స్లీవ్‌లెస్ డ్రెస్‌లు మరియు బెడ్‌పై అందాల ఆరబోతతో కూడిన బోల్డ్ ఫోటో షూట్‌లతో కుర్రకారును ఆకట్టుకుంటోంది. తాజాగా ఈ అమ్మడు బోల్డ్ షోతో రెచ్చిపోతూ తన ఫోటోలు షేర్ చేసింది.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396